www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
20 అక్టోబర్ 2025
సంపుటి:3 సంచిక: 292

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు విశాలభారతి దీపావళి శుభాకాంక్షలు. – రజిని పగిళ్ల, మేనేజింగ్ డైరెక్టర్

## బంగాళాఖాతంలోకి ధరణి



- వైరాలో భట్టి విక్రమార్క పర్యటన
- అభివృద్ధికి పూర్తి సహాయ సహకారం
- నేను కూడా ఇక్కడే పుట్టి పెరిగాను
- ఎన్నో పదవుల్లో నిలబెట్టింది
- సమాజం కోసం ఎన్నో ఉద్యమాలు
- ధరణి చట్టం కొందరికి చుట్టంగా మారింది

2



## సీఎం అండతో కొండా గన్ డీల్

- మీడియాతో సబితా ఇంద్రారెడ్డి
- మిస్ వరల్డ్ పోటీల్లో మహిళకు అన్యాయం
- మహిళా జర్నలిస్టులపై కేసులు
- మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు
- కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి
- రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చారు

2

# బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్

### రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు
- దేశ సమగ్రత కోసమే సద్భావన యాత్ర
- గాంధీ అనే పదం దేశానికి పర్యాయ పదం
- 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం
- బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్‌గా మారింది
- రెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందం

2

## ధరణి చట్టం కొందరి చుట్టంలా మారంది




- రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుక
- లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకాలు
- శిల్పకళావేదికాలో సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సర్వేయర్లకు లైసెన్సులు పంపిణీ
- ధరణి చట్టం కొందరికి చుట్టంగా మారంది

2


## మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

- మావోయిస్టులు భారీగా లొంగిపోయారు
- ఆయుధాలు వీడుతూ ఉద్యమానికి స్వస్తి
- ద్రోహులుగా మల్లోజుల, ఆశన్నలు
- 2018లో ఒకసారి పార్టీ వెనుకంజ
- మల్లోజుల తప్పుడు భావజాలం ప్రచారం
- వితండ వాదాన్ని తెరపైకి తెచ్చాడు
- తగిన శిక్ష విధించాలని ప్రజలకు పిలుపు
- విప్లవోద్యమం ఓటమి చెందే స్థితికి



**విశాలభారతి, జాతీయం:**

ఇటీవల మావోయిస్టులు భారీ సంఖ్యలో లొంగిపోయారు. ఆయుధాలను వీడుతూ ఉద్యమానికి స్వస్తి పలికారు. మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న లాంటి టాప్ మావోయిస్టులు తమ అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున పోలీసులకు లొంగిపోయారు. వారి ఆయుధాలను సైతం ప్రభుత్వాలకు అప్పగించారు. ఈ విషయాలను మావోయిస్టు పార్టీ సీరియస్‌గా తీసుకుంది. లొంగుబాట్లపై అభయ్ పేరుతో మావోయిస్టు కేంద్ర కమిటీ 4 పేజీల లేఖ విడుదల చేసింది. విప్లవ ద్రోహులుగా మారి శత్రువుల ఎదుట.. లొంగిపోయిన ఇద్దరికి తగిన శిక్ష ప్రజలే విధిస్తారని కమిటీ తన లేఖలో పేర్కొంది. మల్లోజుల (సోను), ఆశన్న (సతీష్)లు విప్లవ ద్రోహులుగా మారారు. 2018లో ఒకసారి పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసింది. అప్పటి నుంచి మల్లోజుల వేణుగోపాల్ బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్రకమిటీ సమావేశంలో మల్లోజుల తప్పుడు భావజాలాన్ని ప్రచారం చేశాడు. ఆయుధాలను వదిలి పెట్టడంపై మల్లోజుల వితండ వాదాన్ని తెరపైకి తెచ్చాడు. మిగతా 3లో..




## ఎవరిని వదిలిపెట్టం

- కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు
- బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి
- కాంగ్రెస్ కొత్తగా ఏమి చేసింది లేదు
- కరోనా కాలంలో కూడా రోడ్లు వేశాం
- కరెంట్ సక్కగా ఉండటం లేదు
- బీసీలను మోసం చేస్తున్నారు
- పేదల ఇళ్లు కూలగొడుతుంది

2






## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

- మావోయిస్టు నిర్మూలనే కేంద్రం ధ్యేయం
- మంత్రి బండి సంజయ్ తెలిపారు
- ఎక్స్‌లో బండి సంచలన పోస్ట్
- మావోయిస్టులకు మద్దతిస్తున్నారు
- సాయుధ వర్గాలతో సంబంధాలు
- వారి ప్రభావం కేవలం 3 జిల్లాలకే
- భద్రత విషయంలో రాజీలేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. అవినీతి, నేరం, మిగతా 2లో..

## రాష్ట్రంలో భారీ వర్షాలు



- ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం
- రాష్ట్రంలో భారీ వర్షాలు పడే ఛాన్స్
- ఉరుములు, మెరుపులతో వర్షం
- ఈరోజు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు
- జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ
- మంగళవారం నాటికి అల్పపీడనం

3



# బంగాళాఖాతంలోకి ధరణి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తాను రాజకీయ ఓనమాలు దిద్దింది వైరాలోనే అని... వైరా నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని.. ఈ ప్రాంత వాసిగా ఈ నియోజకవర్గ అభివృద్ధి కూడా నా బాధ్యతగానే భావిస్తున్నానని.. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వైరాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖులు కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర రావు, ఉంద్రు శ్యాంబాబు, ముళ్లపాటి సీతారాములు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... తాను ఇక్కడే పుట్టి పెరిగానని.. చదువుకున్నానని.. రాజకీయ జీవితం ఇక్కడే ప్రారంభించానని ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నానని.. పార్టీ కోసం.. సమాజంలో పరివర్తనం కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని.. వైరా ప్రజలు ఆశీర్వదించి.. నేడు ఉప ముఖ్యమంత్రి స్థాయికి నన్ను తీసుకువెళ్లారని.. తన మనోగతాన్ని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ఐదు ఆరు యువకులతో ప్రారంభించిన రాజకీయ ప్రస్థానం ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో పదవుల్లో తనను నిలవబెట్టింది అన్నారు.. వైరా పట్టణం కాంగ్రెస్ కంచుకోటని.. గ్రామాల్లో పలు రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ.. అనాదిగా పట్టణం నిండుగా నిటారుగా కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించింది అన్నారు... ఆనాడు పంట పొలాలు ఎండిపోతుంటే భయం బెరుకు లేకుండా.. ఆడున్న పరిస్థితులను ఎదుర్కొని కాలువలను తెంచి వైరా రిజర్వాయర్కు నీళ్లు తీసుకొచ్చామని.. నిరాహార దీక్షలు సైతం చేసామని ఆయన గుర్తు చేశారు... నాడున్న రాజకీయ అంశాలను ఎదుర్కొని.. నేటి వరకు నిటారుగా నిలబడటం వెనుక ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులే కారణమన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయన్నారు.. గత పది ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.. గతంలో పరిపాలించిన పార్టీకి ఎదురు నిలిచి కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి కార్యకర్తల ధైర్యాన్ని నేటికీ మర్చిపోలేదని.. వారందరికీ పార్టీ అవకాశాలిస్తుందన్నారు.. 10 ఏళ్లలో గ్రూప్ 1,2పరీక్షలు కూడా నిర్వహించలేక పోయారని... కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలను సైతం అందజేసిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందని.. రెవెన్యూ చట్టంలో మార్పులు తీసుకొచ్చి ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూభారతి అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చి రైతుల కన్నీళ్లు తుడిచామన్నారు. సంక్షేమ పథకాల అభివృద్ధి కోసం ఎన్ని కష్టాలైనా అనుభవిస్తామని నిధులు మంజూరు చేస్తామని ఖర్చుకు వెనకాడే ప్రసక్తే.. లేదన్నారు.. వైరా పట్టణాన్ని అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని... కంచుకోటగా ఉన్న నియోజకవర్గ ప్రజలు రాందాస్ నాయక్ కు అత్యధిక మెజార్టీ ఇచ్చి శాసనసభ్యుడిగా ఎన్నిక చేశారన్నారు.. వైరా రిజర్వాయర్ కుడి ఎడమ కాలువలు ఆధునికరణ కోసం 100 కోట్ల ఖర్చు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని.. వైరా రిజర్వాయర్కు సీతారామ ప్రాజెక్టు ద్వారా 100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నీళ్లు అందించామన్నారు. వైరా నియోజకవర్గంలో 3,500 ఇల్లు మంజూరు చేశామన్నారు.

వైరా నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు వర్గ విభేదాలు లేకుండా ఐక్యమతంగా కలిసి మెలిసి ప్రాంత అభివృద్ధికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కుఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, వైరా మండల పట్టణ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి ఏదునూరి సీతారాములు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల గంగారావు, దాసరి దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరిని వదిలిపెట్టం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలోని అధికార కాంగ్రెస్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని చెప్పారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏం చేస్తలేదని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ... రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన డెవలప్‌మెంట్ ఏం లేదని విమర్శించారు. తాము కరోనా కాలంలో కూడా రోడ్లు వేశామని తెలిపారు. హైదరాబాద్‌లో చెత్త తీసేటోళ్లు లేరని, రోడ్ల మీద గుంతలు పూడ్చడం లేదని, కొత్తగా వాటర్ బిల్లులు వస్తున్నాయని, కరెంట్ సక్కగా ఉండటం లేదని ఆరోపించారు. రెండేళ్లలో ఏం చేయలేని వ్యక్తి, ఇంకా రెండేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు. రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా డెవలప్‌మెంట్ పేరుతో అధికార పార్టీలోకి పోయిండని... ఆయన ఎవరి డెవలప్‌మెంట్ కోసం పోయాడని ప్రశ్నించారు. అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు ఎవరెవరి సంగతి చూడాలో వాళ్ళ సంగతి చూస్తామని, ఎవరెవరి బెండు తీయాలో తీస్తామని హెచ్చరించారు. ఇదివరకు మాదిరిగా ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం మొత్తం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటుందని అన్నారు. ప్రజల కోరిక తప్పకుండా తీరుతుందని చెప్పారు. దోఖా చేసిన కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే మంచి మొఖా జూబ్లీహిల్స్ ప్రజలకు దొరికిందని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల ప్రజలకు కూడా తప్పకుండా అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు.



కాంగ్రెస్ బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణ బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని దెబ్బగొట్టారని బీఆర్ఎస్ హయాంలో ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారని ఆరోపించారు. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో రేవంత్ రెడ్డి ఇలా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతుందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా అనేది పేదోళ్ల ఇండ్లు కూలగొట్టి ఫోజులు కొడుతుందని విమర్శించారు. అదే పెద్దోళ్లను భయపెట్టి పైసలు వసూళ్లు చేసి వదిలేస్తుందని ఆరోపించారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా అని ప్రశ్నించారు. మూసీకి అడ్డంగా నిర్మాణాలు చేపడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఆరోపణలు చేశారు.



# కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ ఎంఆర్‌ఓగా తోకల శైలు కిరణ్

**కరీంనగర్, విశాలభారతి:**

వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ తోకల శైలుకిరణ్,తాజాగా విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటారు. ప్రిపరేషన్ సమయంలోనే ఆమె తండ్రిగారు కన్ను మూసిన,తన పట్టుదలతో చదువును కొనసాగించి లక్ష్యం సాధించారు.శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె నియామకపత్రం అందుకున్నారు.అనంతరం ఆమెకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నియామకం పొందారు. కష్టసమయంలో ధైర్యాన్ని కోల్పోకుండా,పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె నిరూపించారు.భవిష్యత్తులో భర్త తోకల బాలరాజు సహకారంతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

**( మొదటిపేజీ తరువాయి )**

ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం పూర్తిగా వెలికి తీస్తున్నాయని చెప్పారు. మావోయిస్టులకు మద్దతిస్తున్న రాజకీయ నేతలు సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో బండి సంజయ్ సంచలన పోస్ట్ పెట్టారు.

రాజకీయ రంగస్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లెవేస్తూ, మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా ఇదే మా హెచ్చరిక అంటూ పోస్ట్ చేశారు. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది. దేశభద్రతకు ముప్పుగా పరిణమించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కేంద్ర సంస్థలు కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. అంతర్గత భద్రత విషయంలో రాజీలేదు. తప్పువైపు నిలబడే వారెవరైనా సరే పడిపోక తప్పదని బండి సంజయ్ పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వం మావోయిస్టులను నిర్మూలించడానికి ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్రప్రభుత్వం చెబుతోంది. ఆయుధాలు విడిచిపెట్టాలని విజ్ఞప్తి చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. దేశంలో ప్రస్తుతం నక్సలైట్ల తీవ్ర ప్రభావం కేవలం 3 జిల్లాలకే పరిమితమైందని కేంద్ర హోంశాఖ అధికారులు బుధవారం వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్, సుక్మా, నారాయణ్‌పుర్ జిల్లాల్లో ఇంకా తీవ్రంగా మావోల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఇప్పటిదాకా 312 మంది నక్సల్స్‌ను హతమార్చామని, 836 మందిని అరెస్టు చేశామని, 1,639 మంది లొంగిపోయారని వెల్లడించారు. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నాయకుడిగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి అలియాస్ సోను లొంగిపోయారు. గత కొద్ది రోజుల క్రితం ఆయుధాలను త్యజించిన వారి వివరాలు అధికారికంగా వెల్లడయ్యాయి. గడ్చిరోలిలో జరిగిన కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో మల్లోజులతో పాటు మరో 60 మంది, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, కాంకేర్, కొండగావ్ జిల్లాల్లో అధికారుల సమక్షంలో 78 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ జనజీవన స్రవంతిలో కలిసిపోయేందుకు పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోలు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటుగా చెబుతున్నారు. వారిలో 98 మంది పురుషులు, 110 మంది మహిళలు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా వీటిల్లో 19 ఏకే47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ లైట్ మిషన్ గన్, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్ గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి.

# బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మూడు తరాలుగా గాంధీ కుటుంబం దేశం కోసం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును సల్మాన్ ఖుర్షీద్‌కు అందించిన నిర్వాహకులను అభినందిస్తున్నా. దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయ పదం. గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది. దేశ సమగ్రతను కాపాడేందుకు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారు. ఇందిర వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిది'' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ''గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్ అనుబంధం ఈనాటిది కాదు. మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పనిచేస్తోంది. సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ సద్భావన అవార్డ్ అందించడం మనందరికీ గర్వకారణం. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ. 21 ఏళ్లకే శాసనసభ్యుడిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ సవరణ తీసుకు రావాల్సిన అవసరం ఉంది. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారు. ప్రభుత్వాలను నిర్ణయించే అధికారం యువతకు ఉండాలన్న సంకల్పంతో రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయో పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. అదే క్రమంలో ఇప్పుడు అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయసును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశ సమగ్రతను, సమైకృతను కాపాడటానికి రాజీవ్ గాంధీ త్యాగాలను గుర్తు చేస్తూ.. గడిచిన 35 ఏళ్లుగా క్రమం తప్పకుండా సద్భావనా యాత్ర సంస్మరణ కార్యక్రమాన్ని జరుపుతున్న నిర్వాహకులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీమ్‌గా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రహస్య ఒప్పందంతో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. వచ్చే ఎన్నికల్లోనూ ఓట్లు చీల్చాలని కుట్ర చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలి'' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# ధరణి చట్టం కొందరి చుట్టంలా మారింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకాన్ని అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ లైసెన్సుల పంపిణీ తొలి అడుగు. గత ప్రభుత్వంలో ధరణి పేరిట జరిగిన తప్పిదాలను సరిదిద్దే క్రమంలో మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇప్పటివరకు 3,456 మందికి లైసెన్సులు మంజూరు చేశాం" అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రెవెన్యూ శాఖలో సర్వే వ్యవస్థను బలోపేతం చేయడానికి నిర్ణయించామని చెప్పారు. "దీనికి 10,000 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 7,000 మందికి శిక్షణ ఇచ్చాం. ఫీల్డ్ ట్రైనింగ్ పూర్తి చేసిన 3,456 మందిని ఎంపిక చేసి, వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్సులు అందజేస్తున్నాం" అని మంత్రి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదా బైనామాల విషయంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల సుమారు 9.80 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని ఆయన తెలిపారు. "మీరు ఈ లైసెన్సులు పొందినంత సంతోషంగా ప్రజలు కూడా మీ సేవలతో సంతృప్తి చెందేలా పని చేయాలి. ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచే విధంగా, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిజాయితీగా వ్యవహరించాలి" అని మంత్రి పొంగులేటి సర్వేయర్లను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గత కేసీఆర్ ప్రభుత్వం మీద సీఎం విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణి చట్టం.. కొందరికి చుట్టంగా మారిందని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. 'ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని ఆధిపత్యం చెలాయించాలని చూశారు. గత ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణం ధరణి చట్టమే. అధికారంలోకి రాగానే ధరణి భూతాన్ని వదిలించాం. భూ సమస్యలు పరిష్కరించాలనే లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు.. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో టీజీపీఎస్సీ పునరావాస కేంద్రంగా ఉండేది. అధికారంలో రాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టుల్లో కేసులు వేసి ఆపాలని చూశారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశాం' అని సీఎం రేవంత్ తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోతెచ్చిన ధరణి చట్టం కొంత మంది దొరలకే చుట్టంగా మారిందన్న రేవంత్ రెడ్డి.. అందుకే ప్రతీ ఒక్క సర్వేయర్ బాధ్యతగా పని చేయాలంటూ సీఎం సూచించారు. 'ధరణి భూతాన్ని పెంచి పోషించి భూమిపై ఆధిపత్యాన్ని చెలాయించాలనుకున్న దొరలకు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. అధికారంలోకి వచ్చాక ధరణి దరిద్రాన్ని వదిలిస్తామని ఆనాడు మేం మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ధరణి భూతం నుంచి విముక్తి కల్పించాం. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలపై గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఆ దిశగా ముందుకెళ్లేందుకు మీ సహకారం ఉండాలి. రైతే దేశానికి వెన్నెముక.. అలాంటి రైతుకు అండగా ఉండండి. తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి' అని సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఎంపికైన సర్వేయర్లకు దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్ర కురుమ సంఘం నూతన అధ్యక్షుడిగా క్యామ మల్లేష్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



నాగోల్‌లోని బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది .ఈ సమావేశానికి రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంఎల్సీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎగ్గె మల్లేషం అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల సూచన మేరకు, క్యామ మల్లేష్ ని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడిగా, అలాగే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎగ్గె మల్లేషం అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నియమితులైన నాయకులకు కురుమ సంఘం సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర కురుమ సంఘం బలోపేతం దిశగా అందరూ కలసి పని చేయాలని ఎగ్గె మల్లేషం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కురుమ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం అండతో కొండా గన్ డీల్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



మిస్ వరల్డ్ పోటీల్లో మహిళకు అన్యాయం జరిగితే దానిపై క్లారిటీ లేదు. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో మహిళా జర్నలిస్టులపై కేసులు. నిండు సభలో మహిళా ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి అవమానించారు. ఇప్పుడు మాగంటి సునీతపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు దారుణం. మంత్రి ఇంటిపైకి పోలీసులు రాష్ట్రంలో మహిళ పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిదర్శనం' అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని తెలిపారు. రేవంత్ రెడ్డి గన్ కల్చర్, కొండా సురేఖ అంశంపై హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఆదివారం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సబితా మాట్లాడుతూ.. 'సీఎం కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల అభివృద్ధి. నేడు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది. రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చారు. మంత్రి ఇంటి పైకి అర్థ రాత్రి పోలీసులు వెళితే దానిపై ఎఫ్ఐఆర్ ఉందా? పోలీసులు దీనిపై ఎందుకు మౌనం వహిస్తున్నారో డీజీపీ సమాధానం చెప్పాలి? నిందితుడిని మంత్రి కారులో తీసుకుపోతే ఎందుకు కేసు పెట్టలేదు. రేవంత్ రెడ్డి స్వయంగా గన్ ఇచ్చారని మంత్రి కూతురు ఆరోపిస్తే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? సిమెంట్ కంపెనీ యజమాని దగ్గర కంప్లైంట్ తీసుకున్నారా?' అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. 'కొండా సురేఖ అంశంలో ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి. డీజీపీ అధికారంలోకి వచ్చాక ఏ బుక్ లేదు చట్ట ప్రకారం చర్యలు అన్నారు. రేవంత్ రెడ్డిపైనే ఆరోపణలు.. మంత్రులపై ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి' అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. 'మంత్రివర్గ సమావేశంలో ఏ మంత్రి వాటా ఎంత అనే దానిపై చర్చిస్తున్నారు. దీనిపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి. కాంగ్రెస్ ఇంచార్జితో మాట్లాడుకున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఇది పార్టీ వ్యవహారం కాదు.. ప్రజలకు సంబంధించినది. మేడారం జాతర పనులు ఒక శాఖ నుంచి మరో శాఖకి ఎందుకు మార్చారు. సిమెంట్ కంపెనీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి' అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. 'మంచిరేవుల భూముల వ్యవహారంపై సీఎం సోదరులపై ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు. కేంద్ర మంత్రులు ఇద్దరు ఉండి ఎందుకు విచారణ జరపరు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఉండి గన్ కల్చర్ పై విచారణకు ఎందుకు ఆదేశించరు' అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. 'రాష్ట్రంలో పాలన గాడీ తప్పింది. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో గన్ తో బెదిరించే పరిస్థితి నెలకొంది' అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. 'హరీష్‌రావు మంత్రివర్గ సమావేశంపై మాట్లాడితే సీతక్క తల్లిదండ్రులపై ఎందుకు ప్రమాణం చెయ్యాలి. మేడారం పనులు మాకు దక్కలేదని మీరు అనలేదా. మీ నియోజకవర్గం కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగి పట్ల లైంగిక వేధింపులపై ఎందుకు స్పందించలేదు. మాగంటి సునీత పై మంత్రుల వ్యాఖ్యలు దౌర్భాగ్యం' అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మండిపడ్డారు.'మంత్రి కూతురే ఆరోపణలు చేస్తుంటే మీ పాలన ఎలా ఉందో ప్రజలకి అర్థం అవుతుంది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఏ ముఖంతో సంబరాలు చేసుకుంటారు' అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్ ప్రశ్నించారు.







# మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

**(మొదటిపేజీ తరువాయి)**

కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల లొంగిపోయాడు. విప్లవ ద్రోహులు మల్లోజుల వేణు గోపాల్, ఆశన్నలకు తగిన శిక్ష విధించాలని ప్రజలకు పిలుపునిస్తున్నాం. ఇప్పుడు లొంగిపోవడాలు పార్టీకి తాత్కాలిక నష్టం మాత్రమే. ప్రాణ భీతితో ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ.. పార్టీకి నష్టం కలిగిస్తే ప్రజలే బుద్ధి చెబుతారని' మావోయిస్టు కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ లేఖలో పేర్కొన్నారు.

విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువుకు లొంగిపోయిన సోను, సతీష్ లకు, వారి అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా విప్లవ ప్రజలకు పిలుపునిస్తున్నాం. మా పార్టీ కేంద్రకమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు సోను, రండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీసీ ఎస్.ఎన్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీవ, 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14. నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసారు. మా పార్టీకి, విప్లవ ప్రులకు చెందిన 50 తుపాకుల్ని రత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాబు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య, విప్లవ 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన వందకారణ్య విప్లవోద్యమం. దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి సోనులో రాజకీయ బలహీనతలు బయటపడ్డూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో డి నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడు బరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పోలిట్ బ్యూరో (పీడీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దణానికి సీసీ, పీజీలు కృషి చేసాయి. 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లేసం సోనులోని వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (జ్యూరాళ్లసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్.జెడ్ సీ, సభ్యులు ఆయనలోని ఆస్యవర్ధధోరణులను సరిదిద్దణానికి విమర్శలు పడుతూ వచ్చారు. అయితే, 2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి థామ్రేడ్ జనవరాలు అమరత్వం తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిలేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన కగార్ యుద్ధంతో విప్లవకారులందరు. విప్లవ ప్రజలంచదు ప్రతిరోజూ శత్రు దులు ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ యుద్ధాన్ని, ప్రాణాంతక చుట్టుముట్టి మట్టుబెట్టే దాదులను ప్రతిఘటిస్తూ ప్రతిరోజూ ప్రాణ త్యాగానికి సిద్ధపడి నిబ్బరంగా నిలబడే స్థితిగా మారింది. సోనులో పెరుగుతూ వచ్చిన సుఖలాలస, స్వార్థం అ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకోని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణచీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ. సైనిక పంథా (వ్యూహం) ఫలిగంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుదాలి శత్రువుకు అప్పగించి. తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాడ, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగపాటు పత్రికా ప్రకటనను విడుదల చేసారు.



## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి

**మునుగోడు, విశాలభారతి:**

ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని రావుల శ్రీను ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మునుగోడు నియోజకవర్గం ప్రజలందరికీ హృదయ పూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు.



# రాష్ట్రంలో భారీ వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు నిష్క్రమించగా గత కొద్దిరోజులుగా చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. అయితే వచ్చే వారం ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ఏపీ, తెలంగాణలో మళ్లీ మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన వివరాల ప్రకారం ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది తదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ దక్షిణమధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండముగా బలపడే సూచనలున్నాయి. ఈ ప్రభావంతో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక ఇవాళ ఏపీలోని (191025) శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలిక పాటి వర్షాలు కురిసే సూచనున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



శనివారం సాయంత్రం 5 గంటలకు విజయనగరం (జి) నెల్లిమర్లలో 49.7 మిమీ, కృష్ణా (జి) ఘంటసాలలో 44.7 మిమీ, తిరుపతి (జి) 27.7 మిమీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.ఇక తెలంగాణలో నాలుగైదు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం రిపోర్ట్ ప్రకారం ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి. నారాయణపేట, గద్వాల జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. అక్టోబర్ 20వ తేదీన పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడొచ్చు. ఇక పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి,మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్. కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనున్నాయి. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

## సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి



**దేవరుప్పల, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్టగోట్టొద్దని,ఇందిరమ్మ రాజ్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఒరిగిందేమీ లేదని సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్&వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా 3వ మహాసభ దేవరుప్పుల మండలం,సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్స్ లో మహాసభ ప్రారంభం సూచికగా సిఐటియు పథకావిష్కరణలు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న చేశారు. అనంతరం జరిగిన మహాసభకు అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పైళ్ళ గణపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాల నిర్వహణతో పాటు పల్స పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారని అన్నారు.

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

గులాబీ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఆదివారం తెలంగాణ భవన్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ కు చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ తో పాటు వీరి అనుచరులు మాజీ ప్రజాప్రతినిధులు సుమారు 500 మంది గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి పేరు చెప్పి ప్రకాష్ గౌడ్ పార్టీ మారారని ఆరోపించారు. మరి ఆయన అభివృద్ధి చేశారా..



అని ప్రశ్నించారు. ప్రకాష్ గౌడ్ తన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ మారినట్లు ధ్వజమెత్తారు. సుల్తాన్పల్లి, ఘాన్సిమియగూడ వ్యవహారాలు అందరికీ తెలుసని, మరో రెండేళ్లలో బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు అందరి సంగతి తెలుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## మా వైన్స్ మాకే అంటున్న గౌడ్స్

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**

అడవిదేవులపల్లి మండలంలో గౌడులకు రిజర్వేషన్ అయిన వైన్స్ షాపులను గౌడ కులస్తులే లక్కీ డ్రాలో పాల్గొనాలని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా జాతి అభివృద్ధి ముందుచూపు ఆలోచనతో గౌడ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని రాష్ట్రంలో పలు చోట్ల రిజర్వుడు చేసిన గౌడుల వైన్స్ లు అక్రమాలకు గురవుతున్నాయి. దళారీ వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థ గౌడ కులస్తులకు ఆశ చూపి రిజర్వుడు అయిన గౌడ వైన్స్ లు వేరే వ్యక్తుపై బినామీగా ఉండొద్దని అలా ఉన్న వైన్సులు రద్దు చేయించి చట్టపరంగా మరల లక్కీ డ్రా తీస్తారని బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, గాలి వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యాల గౌడ్, మట్టయ్య గౌడ్, రాంబాబు గౌడ్ కనకయ్య శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ బదిలీ

**కీసర, విశాలభారతి:**

కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ ను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.శామీర్ పేట మండల తహసీల్దార్ యాదగిరి రెడ్డిని కీసరకు నియమించారు.కీసరలో పనిచేసిన తహసీల్దార్ అశోక్ కుమార్ ను కుత్బుల్లా పూర్ కి బదిలీ చేసిన చేశారు.

## దీపావళి శుభాకాంక్షలు

**మునుగోడు, విశాలభారతి:**

మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ మరిన్ని ప్రగతి కాంతులు నింపాలంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారద్రోలి వెలుగులను నింపే పండుగగా దేశ ప్రజలు దీపావళి పండుగ జరుపుకుంటారని అన్నారు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. ప్రజల జీవితాలు ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా' ఆరేళ్ల సైదులు పేర్కొన్నారు.





## తొర్రూర్ డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడి గా మహంకాళి.వెంకటేశ్వర్లు**

**తొర్రూర్, విశాలభారతి:**

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు వెల్తూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగింది .ఈ సమావేశంలో మీడియా తొర్రూరు మండల డిజిటల్ మీడియా కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది.అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు పొన్నోజు యశ్వంత్,ప్రధాన కార్యదర్శి వేర్పుల మహేష్,కోశాధికారిగా ధరావత్ రాజేందర్,సహాయ కార్యదర్శి పొడకంటి శేఖర్, కార్యవర్గ సభ్యులు పబ్బోజు భరత్ కుమార్,మంగళపల్లి నాగరాజు,పున్నం సారయ్య,కొండ్లె ఉమేష్,ఎండి బషీర్ అరురి రవి,కుంభం మహేష్ కుమార్ గౌడ్ లను కమిటీగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎండి రహీం రాయిశెట్టి ఉపేందర్, కే.శ్రీకాంత్,మడిపెద్ది కార్తీక్,పల్లె దేవేందర్,ఎం శ్రీనివాస్,ఎర్పుల రమేష్,కే.రమేష్,జే.వాసు, టి.హరీష్,ఓ.సైదులు,వి.మహేందర్, రాపోలు శ్రీనివాస్ మొత్తం 25 మంది విలేకర్లు పాల్గొన్న సమావేశం కమిటీను ఎన్నుకొని విధి,విధానాలు, రూపొందించుకోవడం జరిగింది. ప్రజలకు వార్తలు చేరవేయడం లో డిజిటల్ మీడియా ముందంజలో ఉంటామని అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- **మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**
- **ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి**
- **ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసే దీపాల పండుగ**
- **ప్రతి ఇల్లు సకల శుభాలు,సిరిసంపదలతో వెల్లివిరియాలి**
- **పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి**
- **దీపావళి ఉత్సాహంగా జరుపుకోవాలి**

**హైదరాబాద్, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నల్గొండ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితాలలో వెలుగు నింపే దీపావళి కావాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ అందరికీ సుఖ సంతోషాలు, సరికొత్త వెలుగులతో ప్రకాశించాలని కోరారు. ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే..మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ..జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి" అని మంత్రి పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ ,ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు,సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. పిల్లలు,పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ..ఈ దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





## చిన్నారులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి

**దేవరుప్పల, విశాలభారతి:**

మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల రాములు యాదమ్మ కుమారుడు ఆకుల రాజశేఖర్ సుమ దంపతుల కుమార్తెలు ఆకుల నక్షత్ర, చైత్ర చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకారణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కారు పోతుల యాదయ్య,రెడ్డి రాజుల రమేష్, ఊడుగు సత్యనారాయణ,చీకటి యాకన్న, గోడిశాల శ్రీనివాసు, గోడిశాల మధు, తోటకూరి రమేష్, పత్తేపురపు శేఖర్, బుర్ర యాకస్వామి, కారు పోతుల యాదయ్య, ఆకుల యాదయ్య, తదితరులున్నారు.

## భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఉప్పల

**ఎల్బీనగర్, విశాలభారతి:**

హైద్రాబాద్ లోని చార్మినార్ వద్ద ఉన్న ఒక ప్రసిద్ధ ఆలయం భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తకి శాలువాతో సత్కరించడం జరిగింది. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ చారిత్రిక ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయం కారణం



గానే హైదరాబాదు నగరాన్ని పూర్వం 'భాగ్యనగరం' అని పిలిచేవారని చెబుతారు అని ఆయన అన్నారు. ఆ భాగ్య లక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## మునుగోడు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**మునుగోడు, విశాలభారతి:**

ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని బి ఆర్ఎస్ మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మునుగోడు నియోజకవర్గం ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. మునుగోడు నియోజవర్గ, ప్రజలు ఆయురారోగ్యాలు,సిరి సంపదలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నకార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్లోని సుభద్ర నగర్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ ఫోరం హాల్ వద్ద సుభద్ర నగర్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం సుభద్ర నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సిరి పల్లబ్ హాస్పిటల్స్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమని, సీనియర్ సిటిజన్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కలిసికట్టుగా ఉంటూ ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని వారు అభినందించడం జరిగినది. అదేవిధంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన సిరి వల్లభ్ హాస్పిటల్స్ వారికి కార్పోరేటర్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరి వల్లభ్ సిబ్బంది డాక్టర్ రాఘవ ఆదిత్య, డాక్టర్ అపూర్వ, డాక్టర్ భాగ్యానంద్, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు డాక్టర్ అప్పారావు, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రారంభ మహేష్, బిజెపి సీనియర్ నాయకులు సంఘీ అశోక్, ఆకుల అరుణ్ , ఎర్ర ప్రేమ, బీజేవైఎం అధ్యక్షులు అఖిల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీలు పార్టీకి వెన్నుముక లాంటి వారు

**ఏఐసిసి పరిశీలకులు, ఎంపీ రాబర్ట్ బ్రూస్**

**ఎల్బీనగర్, విశాలభారతి:**



రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియలో భాగంగా ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని కర్మన్ ఘాట్ లోని కన్వెన్షన్ లో నిర్వహించడం జరిగింది. ఏఐసిసి పరిశీలకులు, ఎంపీ రాబర్ట్ బ్రూస్ ముఖ్యఅతిథిగా రాగా టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి మధుయాష్కిగౌడ్, డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాబర్ట్ బ్రూస్ మాట్లాడుతూ... రాష్ట్ర మొత్తం జనాభాలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో సగం మంది ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ బలపడడం ఎంతో ముఖ్యమన్నారు. డీసీసీలు పార్టీకి వెన్నుముక లాంటి వారు అన్నారు. పార్టీలో ప్రభుత్వంలో వారి నిర్ణయం కీలకంగా మారనుందన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా మనందరం కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా డీసీసీలను బలోపేతం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని తాను ప్రతిసారి అధిష్టానం దృష్టికి వెళ్తున్నానని పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి కార్యక్రమానికి, సభలు సమావేశాలకు జన సమీకరణలో రంగారెడ్డి జిల్లా మరీ ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు రేపు జరగబోయే ఏ ఎన్నికలలోనైనా అభ్యర్థులను నిర్ణయించే విషయంలో కీలకంగా ఉంటారని పేర్కొన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికే డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికచేసేలా అధిష్టానం దృష్టికి తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీ ధర్మకర్తలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, తదితర పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులందరూ హాజరయ్యారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని రేసులో పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్, విశాలభారతి:**

మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏఐసీసీ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎంపికలో భాగంగా జిల్లాకి అబ్జర్వర్ గా విచ్చేసిన శరత్ రౌత్ ఏఐసీసీ పర్యవేక్షకులు,ఒడిశా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పీసీసీ కోఆర్డినేటర్లు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘుమయి మరియు రంగనాథ్ ను కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తును అందచేసిన మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంఛార్జి పబ్బు రాజు గౌడ్.తదినంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పార్టీ నిర్ణయాలకు లోబడి ఎన్నో సేవలు చేశానని ఇకపై కుడా చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించాలని సమావేశంలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేన రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# దీపావళి శుభాకాంక్షలు

**పండుగ శుభాకాంక్షలు తెలిపిన డా. వర్త్యవత్ రాజు నాయక్**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు యాచారం మండలంలోని నందివనపర్తి మాజీ సర్పంచ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకుడు డా. వర్త్యవత్ రాజు నాయక్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ మరిన్ని ప్రగతి కాంతులు నింపాలంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారద్రోలి వెలుగులను నింపే పండుగగా దేశ ప్రజలు దీపావళి పండుగ జరుపుకుంటారని అన్నారు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. ప్రజల జీవితాలు ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా' అని రాజు నాయక్ పేర్కొన్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వాఖ్యాలు సిగ్గుచేటు

- **ఆగ్రహం వ్యక్తం చేసిన పట్నం ఏఎంసి డైరెక్టర్ శ్రీశైలం యాదవ్**
- **సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్**
- **లేదంటే ఆందోళన చేస్తామంటూ హెచ్చరికలు**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నత కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న నవీన్ యాదవ్ ను రౌడీగా చిత్రీకరించడం దురదృష్టకరం అన్నారు. బలహీన వర్గానికి చెందిన వ్యక్తి నామినేషన్ వేసిన సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన అభిమానులను , ప్రజలను చూసి జీర్ణించుకోలేక సుధీర్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటన్నాడు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజలకు బేషరతుగా సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సేవలు

**తొర్రూరు, విశాలభారతి:**

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో నిరుపేదలకు సేవలందిస్తామని క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అన్నారు.అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఉన్న నిరుపేద గుడిసేవాసులకు నెల రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ,పేద మహిళలకు చీరలు,పేద ప్రజలకు దుప్పట్లు,టీ షర్ట్ లు, టవల్స్, పెద్ద ముప్పారం లో లయన్ దారం కుమారస్వామి ఏర్పాటు చేసిన అమ్మ ఒడి ఆశ్రమంలో వృద్ధులకు పరుపులు, దిండ్లు, వారం సరిపడ్డ కూరగాయలు, నెల రోజులకు సరిపడ్డ నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం, స్టీల్ ప్లేట్లు, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. పేదరికంలో జీవిస్తున్న ప్రజలు వారిని బయటకు తీర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు పోరాటాలు వృధానే అవుతున్నాయని, పేదరికంతో కొంతమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. సేవలు చేయడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జెర్సీ చిదిరాల నవీన్,క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# జనసేన నాయకులను కలిసిన గోవర్ధన్

అడవిదేవులపల్లి, విశాలభారతి: జనసేన నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జనసేన పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రామ్ తాళ్లూర్ ని మరియు టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ టెంపుల్ చైర్మన్ గా నియమితులైన తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ని ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జనసేన నాయకులతో కలిసి వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జిల్లా నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్,షేక్ హసన్ మియా,గుఇగంటి నాగరాజు,తోట నవీన్, గౌనెల యస్వంత్,కస్తాల అభిషేక్, తదితరులు పాల్గొన్నారు .

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు

**కేసు నమోదు చేసిన మహబూబాబాద్ టౌన్ పోలీసులు**

**మహబూబాబాద్, విశాలభారతి:**




మహబూబాబాద్ పట్టణంలోని సుందరయ్య నగర్‌కు చెందిన బానోత్ వినోద్, సిద్ధు అనే యువకుడు సోషల్ మీడియాలో రాజకీయ పార్టీ ప్రముఖ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. బిఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి అసభ్యకరమైన, అవమానకరమైన పదజాలంతో కూడిన వ్యాఖ్యలు ఫేస్‌బుక్‌లో పోస్టు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ పోస్టులు రాజకీయ వర్గాల మధ్య విభేదాలు, గొడవలకు దారితీయవచ్చని భావించిన పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు వెన్నమల్ల అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ టౌన్ పోలీసులు తెలిపారు. "సోషల్ మీడియా వేదికగా ఎవరైనా వ్యక్తులు వర్గాల మధ్య, పార్టీల మధ్య విభేదాలు రేకెత్తించేలా ప్రవర్తిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు. మహబూబాబాద్ పోలీసులు ప్రస్తుతం ఆధారాలు సేకరించి, సంబంధిత ఫేస్‌బుక్ అకౌంట్ వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. దర్యాప్తు పూర్తయ్యాక న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు టౌన్ పోలీసులు తెలిపారు.



# కామ్రేడ్ నున్న నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలి

**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా నున్న నారాయణ నగర్ కాలనీ సిపిఎం శాఖల ఆధ్వర్యంలో తొమ్మిదవ వర్ధంతి జరిగింది. ఈ వర్ధంతికి ముఖ్య అతిథిగా సమ్మెట రాజమౌళి హాజరై ముందుగా నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదుపరి కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ... నున్న నారాయణ బ్రతికున్నంత కాలం పేదల పక్షాన పేదలతో మమేకమై అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల మనిషిగా పేరుపొందిన నాయకుడు అన్నారు. అగ్రకులంలో పుట్టి అణగారిన ప్రజల కోసం దోపిడి సమాజాన్ని మార్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు చేసిన ఘనుడు అన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో వేన్నవరం కాలువ వెంటనే పూర్తి చేయాలని ఎన్నోసార్లు రైతులను సమీకరించి పోరాటాలు చేసి కాలువను సాధించిన ప్రజా నాయకుడు అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన మహనీయుడాన్నారు. నేటితరం నారాయణ స్ఫూర్తిని తీసుకుని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పేదల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల ఉపేంద్ర, జంగ కళావతి, జనగాం సైదులు, ఎస్కే ముస్తఫా, బోనగిరి దేవేందర్, ఎండి ఈ ఈమాంబి, తోట పుష్ప, శైలజ, సునీత, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై జరిగిన భయంకర రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్నూర్ గ్రామానికి చెందిన చితలూరి వెంకన్న (55) అనే రైతు తన కుమారుడు చితలూరి గణేశ్ (23) గత నాలుగు నెలలుగా ఎల్‌బీ నగర్‌లోని దుర్గా ఫైర్‌వర్క్స్ షాపులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు.18 అక్టోబర్ రాత్రి విధి నిర్వహణలో భాగంగా గణేశ్ ఇతర కార్మికులు రమేష్ (డీసీఎం డ్రైవర్), వల్లపు సతీష్, దేశగాని సందీప్, గంట మహేశ్లతో కలిసి ఫైర్‌వర్క్స్ లోడ్ చేసిన డీసీఎం వాహనంలో ఎల్‌బీ నగర్ నుంచి ఘట్‌కేసర్ వైపు బయలుదేరాడు. అక్కడ సరుకు దింపిన అనంతరం మహేశ్వరం ఫైర్‌వర్క్స్ గోదాంలోకి తిరిగి వెళ్తూ, ఉదయం సుమారు 3.30 గంటల సమయంలో ఓఆర్ఆర్ లోని ఎగ్జిట్ నంబర్ 10 సమీపంలో ఈ దారుణం జరిగింది.ముందుగా నిలిపి ఉంచిన లారీ ఎటువంటి సూచనలూ లేకుండా, హెచ్చరిక లైట్లు వేయకుండా రోడ్డుపై నిలిపివేయడం వల్ల డీసీఎం డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి లారీ వెనుకభాగాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గణేశ్ తలకు తీవ్ర గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందగా, సతీష్, సందీప్ గాయపడ్డారు. మృతదేహాన్ని ఆస్మానియా దవాఖాన మృతదేహశాలకు తరలించగా, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్రస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్స్

**కీసర, విశాలభారతి:**




పల్లవి విద్యా సంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య ఆదేశాల మేరకు దమ్మాయిగూడ మున్సిపాలిటీ అహ్మద్ గూడలో ఆదివారం ప్రిన్సిపాల్ శ్రీలత చన్నా ప్రగఢ అధ్వర్యంలో నిర్వహించిన 6వ తెలంగాణ రాష్ట్రస్థాయి కల్టివేటింగ్ ఆర్ట్ డ్రాయింగ్ కాంపిటేషన్స్ నిర్వహించారు.ఈ కంపటేషన్ లో హైదరాబాద్ నలుమూలల నుండి 300 మంది విద్యార్థులు పదహారు పైగ విద్యా సంస్థలు పాల్గొన్నాయి.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్ట్స్ కళా అనేది ముఖ్యం అని తెలిపారు.చదువుతో పాటు ఇటువంటి ఆర్ట్స్ నేర్చుకోవడం వలన విద్యార్థులకు సృజనాత్మకంగా ఉంటుంది అని అన్నారు.కల్టివేటింగ్ ఆర్ట్ నిర్వాహకులు జ్యోతి శ్రీధర్ రెడ్డి,జ్యోతీ సహకారంతో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్ కంపటేషన్ లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన నూకం కృష్ణ**
**ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు**

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నందివనపర్తి జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని యూత్ సలహాదారులు పి.బ్రహ్మాచారీ , పాండరి ,ఎం.యాదయ్య , పుట్టపాక ప్రవీణ్ కుమార్ ,సంఘం గణేష్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా నూకం కృష్ణ (అంబ్రోస్), ఉపాధ్యక్షుడిగ కొండాపురం శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా కొండాపురం క్రిష్ణ ,ప్రచార కార్యదర్శిగా గుండెమోని శివకుమార్ (జర్నలిస్ట్) ,ఆర్థిక కార్యదర్శిగా కొండాపురం శ్రీనివాస్ ,క్రీడల కార్యదర్శులు కొండాపురం రమేష్, పి. వెంకటేష్ ,సంయుక్త కార్యదర్శిగా సామ మధూకర్ ,సాంస్కృతిక కార్యదర్శులుగా సామ పవన్, కేశమోని ధనుష్, ఆడిటర్స్ గా గుండెమోని రాఘవేందర్, నెర్రె మల్లేష్ తో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు నూకం కృష్ణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షుడు బాధ్యతలు అప్పగించినందుకు సీనియర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు నూకం రామస్వామి, నూకం మహేందర్ ఇతరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపిన యంజాల ప్రహ్లాద్



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

బహుజన్ సమాజ్ పార్టీ రంగా రెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా యంజాల ప్రహ్లాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ మాట్లాడుతూ.. నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత నాపై అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. బహుజనుల రాజ్యాధికారమే నా లక్ష్యం. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని తెలిపారు.అలాగే, ఈ బాధ్యత సాధనలో సహకరించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, నాయకులు చిత్రం కృష్ణ, డొప్ప తరుణ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టిన రాజ్‌కుమార్

- **కవితల జంటకు ఆశీర్వచనాలు**
- **డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

**కురవి, విశాలభారతి:**



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చీమ్లా తండ గ్రామపంచాయతీకి చెందిన ధారావత్ రాధాకృష్ణ సాంకు దంపతుల కుమారుడు రాజ్‌కుమార్, కవితలతో ఘనంగా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వివాహానంతరం చీమ్లా తండాలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ వేడుక హర్షాతిరేక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి, "మీ దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యంతో నిండాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. బి.ఆర్.ఎస్. యువజన రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ ధారావత్ వెంకన్న, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు భూక్య శ్రీను, భూక్య భద్రు, సంజీవ, గోపిచంద్, నాగేష్, బిక్షం, భాస్కర్, సర్వన్ డి.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాశ్, సింహాద్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**మేడ్చల్, విశాలభారతి:**

సోమవారం దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని తెలిపారు.అలాగే బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తత వహిస్తూ ,దీపావళి రోజున లక్ష్మీ పూజ చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.




విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
హైదరాబాద్
సోమవారం
20 అక్టోబర్ 2025
CINEMA



# గెట్ రెడీ.. ధ్రువ్ విక్రమ్ బైసన్

విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ మూవీ లవర్స్‌లో ఎక్జయిట్‌మెంట్‌ను పెంచేస్తున్నారు మేకర్స్. రిలీజ్‌కు ఇంకా ఐదు రోజులే ఉన్ననేపథ్యంలో కొత్త పోస్టర్ షేర్ చేశారు.కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం బైసన్ . స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు మారి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 24న గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ మూవీ లవర్స్‌లో ఎక్జయిట్‌మెంట్‌ను పెంచేస్తున్నారు మేకర్స్. రిలీజ్‌కు ఇంకా ఐదు రోజులే ఉన్ననేపథ్యంలో కొత్త పోస్టర్ షేర్ చేశారు. ఆ మృగం మేల్కొనడానికి ఇంకా 5 రోజులు మాత్రమే ఉంది.. అంటూ రిలీజ్ చేసిన నయా పోస్టర్‌లో సినిమాలోని పాత్రలు ఎలా ఉండబోతున్నాయో మరోసారి హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. షార్ట్ హెయిర్‌లో ధ్రువ్ విక్రమ్, పల్లెటూరి అమ్మాయిగా అనుపమ పరమేశ్వరన్ కనిపిస్తుండగా.. మిగిలిన పాత్రలు, యాక్టర్లకు సంబంధించిన లుక్స్ క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ టీం ఈ సారి గట్టిగానే బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు రెడీ అవుతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే షేర్ చేసిన బైసన్ లుక్‌లో బ్యాక్ డ్రాప్‌లో అడవిదున్న కనిపిస్తుండగా.. దాని ముందు కండలు తిరిగిన దేహంతో రన్నింగ్‌కు రెడీ అన్నట్టుగా ఉన్న ధ్రువ్ విక్రమ్ స్టిల్ హైప్ క్రియేట్ చేస్తోంది.




# వసూళ్ళతో అదరగొడుతున్న 'డ్యూడ్'

కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నేహా శెట్టి అలాగే మమిత బైజు హీరోయిన్స్ గా దర్శకుడు కీర్తిశ్వరన్ తెరకెక్కించిన ఎంటర్టైనర్ చిత్రం "డ్యూడ్". ఈ దీపావళి కానుకగా తెలుగు సహా తమిళ్ లో రిలీజ్ కి వచ్చిన ఈ సినిమా భారీ ఓపెనింగ్స్ ని డే 1 అందుకున్న సంగతి అందరికీ తెలిసిందే.ఇక ఇదే హోల్డ్ తో డే 2 కూడా రాబట్టడం విశేషం రెండో రోజు కూడా ఈ చిత్రం 20 కోట్లకు పైగా రాబట్టి అదరగొట్టింది. ఇలా మొత్తం రెండు రోజుకి మొత్తం 45 కోట్లు అందుకొని దుమ్ము లేపింది. దీనితో ఈ సినిమా ఈజీగా 100కోట్ల వసూళ్లు అందుకునే ఛాన్స్ ఉందని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

# ఇంట్రెస్టింగ్‌గా బ్లాక్ గోల్డ్ టైటిల్ లుక్..

తొలిసారి హీరోయిన్ సెంట్రిక్ సినిమాతో ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతోంది. యోగేశ్ కేఎంసీ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి సంయుక్తామీనన్ సమర్పకురాలిగా వ్యవహరిస్తుండటం విశేషం.. షూటింగ్ కొనసాగుతోంది. కాగా ఈ మూవీ టైటిల్‌ను లాక్ చేశారు మేకర్స్.భీమ్లా నాయక్ సినిమాతో తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది మలయాళ బ్యూటీ సంయుక్తా మీనన్. ఈ భామ తొలిసారి హీరోయిన్ సెంట్రిక్ సినిమాతో ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతోంది. యోగేశ్ కేఎంసీ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి సంయుక్తామీనన్ సమర్పకురాలిగా వ్యవహరిస్తుండటం విశేషం.. షూటింగ్ కొనసాగుతోంది. కాగా ఈ మూవీ టైటిల్‌ను లాక్ చేశారు మేకర్స్.





# చరణ్ హ్యూమానిటీకి ఫ్యాన్స్ ఫిదా

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక పెద్ది చిత్రం వచ్చే ఏడాది రిలీజ్ కానుంది. ఐతే, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో తిండి కూడా మానేసి బుచ్చిబాబు ఫుల్ బిజీగా ఉంటున్నాడట. దీంతో, రామ్ చరణ్.. "ముందు ఆరోగ్యం ముఖ్యమని, తర్వాతే సినిమా" అంటూ బుచ్చిబాబుకి క్లాస్ పీకినట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ వార్తలో ఎంత వాస్తవం ఉందో తెలియదు గాని, చరణ్ చూపిన హ్యూమానిటీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. కాగా, ఇప్పటి వరకూ చరణ్ నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందని టాక్. మొత్తానికి బుచ్చిబాబు రాసిన ఈ సినిమా స్క్రిప్ట్ చాలా భిన్నమైందట. అన్నట్టు 'పెద్ది' వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ కానుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. మరి పెద్ది సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రెహమాన్ ఈ చిత్రానికి స్వరాలు అందిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.